శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ప్రజాగళం యాత్రను విజయవంతం చేయండి



**వింజమూరు,మార్చి27,ప్రభాతవార్త** :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ప్రజాగళం' యాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా పలమనేరు నుండి ప్రారంభమైన యాత్ర శుక్రవారం వింజమూరుకు వస్తారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర తెలిపారు. బుధవారం ప్రజా గళం యాత్ర ఏర్పాట్లను పరిశీలించేందుకు వింజమూరుకు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రజా ఆశీర్వాదం అందించి ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. ప్రజా గళం యాత్రలో చంద్రబాబు వింజమూరు పట్టణంలో రోడ్‌షో నిర్వహిస్తారన్నారు. పెద్దఎత్తున ప్రజలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ,చెంచలబాబు యాదవ్, స్థానిక మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఉదయగిరి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, గూడా నరసారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి , కోడూరు నాగిరెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, నీలం పెరుమాళ్ళు , మంచాల శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లేదు ప్రచార ఆర్భాటమే నారాయణది

### వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్,మార్చి 27,ప్రభాతవార్త:**ఎన్నికలవేళ అబద్ధపు ప్రచారాలు చేస్తూ నారాయణ పబ్బం గడుపుకుంటున్నాడని అభివృద్ధి మొత్తం తానే చేసినట్టు ప్రగల్బాలు పలుకుతూ సిటీ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నడంటూ వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు.నెల్లూరు మాగుంట లేఔట్ లోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లగా సిటీ మొహం చూడని నారాయణ ఎన్నికలు రాగానే ఇప్పుడు కనిపిస్తున్నాడు కరోనా కష్టకాలంలో ప్రజలకు కపిపించకుండా తిరిగిన నారాయణ,ఇప్పుడు ప్రజల ప్రగల్భాలుపలుకుతున్నాడు అని అన్నా రు. నారాయణ మాట్లాడితే ఎండ్ టు ఎండ్ రోడ్లు నేనే వేస్తా అని చెబుతూ న్నడు.దానివల్ల చెట్లు వేసేకు నేందుకు వీలు లేకుండా భూగర్మ జలాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.తెలుగుదేశం హయాంలో కేవలం ప్రచారం మాత్రమే అభివృద్ధి ఏ మాత్రం జరగలేదని ఆయన విమర్శించారు.2016లో కేంద్రం స్మార్ట్ సిటీలుగా తిరుపతి ,విశాఖ,కాకి నాడ, అమరావతి ప్రాంతాలలో అభివృద్ధి చేసింది అప్పుడు ఏపీలో నారాయణ కానీ కేంద్రంలో ఉన్న వెంకయ్య నాయుడు గాని నెల్లూరు స్మార్ట్ సిటీగా ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు.వైసీపీ హయాంలోనే 1100 కోట్ల నిధులు తీసుకొచ్చి చీటీ అభివృద్ధి పనులు చేశామన్నారు.నేను ఎవరిని విమర్శించను అని చెప్పే నారాయణ సీఎం జగన్ ని అసభ్యంగా విమిర్శస్తున్నారు అలాంటి మాటలు ఇకనైనా ఆపాలని హితవుపలికారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి హయాంలోనే నెల్లూరు జిల్లా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.పదేపదే సిటీ అభివృద్ధి పనులు చేశానని చెప్పుకునే నారాయణ అండర్ గ్రౌండ్ డైనేజీ పులు అస్తవ్యస్తంగా ఇస్తా పూర్తిగా ఉపయోగంలో లేకుండా చేశారని ఈ పనులన్నీ రాబోయే వైయస్సార్సీపి ప్రభుత్వంలో పూర్తిస్తాయిలో నెల్లూరు జిల్లాలో నెల్లూరు సిటీని అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు

## పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్, మార్చి27, ప్రభాత వార్త** 2024సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ ఎటు వంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగిం చుకో వాలని వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వ ర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్ హరినారాయణన్ ఆవి ష్కరించారు.బుధవారం కలెక్టర్ వారి చాంబర్లో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు.ఓటర్లను ప్రభా వితంచేసే వస్తువులను రవాణా చేయడంగానీ ,నిల్వచేయడం కానీ చట్టరిత్యా నేర మని ప్రజలకు అవగాహన కల్పించేలా పోస్టర్లను రూపొందించారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నులశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రవీంధ్రనాథ్‌రెడ్డి,డిప్యూటీ కమిషనర్ దివ్య ప్రత్యూష పాల్గొన్నారు.



## కరోనా ప్యాలెస్ నిర్మించుకున్న కాకాణికి చుక్కెదెరు

**పొదలకూరు మార్చి 27 ప్రభాతవార్త** కరోనా కాలంలో కూడా ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలలో కూడా కక్కృతి పడి దోచుకొని ఆ సొమ్ముతో కరోనా ప్యాలెస్ నిర్మించుకున్న కాకాణికి సర్వేపల్లిలో చుక్కెదరు అయిందని తెలుగుదేశం సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. కాకాణి అవినీతి అక్రమాలతో తన గెలుపు సర్వేపల్లిలో నూటికి నూరుశాతం ఖచ్చితమని ఇది కాకాణికి కూడా బహిర్గతం అయిందని ఆయన అన్నారు.బుధవారం పట్టణంలోని అయ్యప్ప నగర్ శ్రీహరి కాలనీలో ఆయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతు రెండుసార్లు ప్రజలు వేసిన ఓట్లుతో గెలిచిన కాకాణి హయాంలో జరిగిన అవినీతి ని తెలుసుకొని ప్రజలు విస్తుపోతున్నారని పదేళ్ళ కాలం జనాభాను పట్టించుకోకుండా స్వార్ద రాజకీయాలకు కక్షపూరిత కుట్రలకు ఆయన పట్టం కట్టాడని ఎద్దేవ చేశారు. దేవుడు దగ్గర కూడా కాకాణికి క్షమాబిక్ష దొరకదని ఇది కాకాణి గుర్తించుకోవాలని గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న పరిణామాలు సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణికి నిద్రపట్టడం లేదని ఇది వాస్తవమని కాకపోతే చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు.కక్ష రాజకీయాలకు పాలుపడి అవినీతి అక్రమాలతో సొమ్ము చేసుకొని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తు కాకాణి నటిస్తున్నాడని కాకాణి పని అయిపో యిం దని ఇప్పటికే సర్వేపల్లిలో అర్దం అయిందని తన గెలుపుని కాకాణి అవినీతి అక్రమాలు కక్ష పూరిత రాజకీయాలు మాత్రమే గెలిపిస్తాయి అనే దాంతో డోకా లేదని సోమిరెడ్డి కాకాణి పై తీవ్ర ఆరోపణలు చేశారు.రాబోయే ఎన్నికలలో ఇప్పటికే ప్రజలలో వచ్చిన మార్పు చాలా జ్ఞానోదయం అని తెలియని వారు ఉంటే ఆయన ప్యాలెస్ ,ఆయన కక్షపూరిత రాజకీయాలు, ఆయన స్వార్ద కుట్రలు,అవినీతి అక్రమాలు గురించి తెలుసుకొని ఎవ్వరుకు ఓటు వేయాలో నిర్ణయించుకోవాలని హితవు పలికారు.ఈకార్యక్రమంలో టిడిపి మండలనాయకులు తలచిరు మస్తాన్‌బాబు,పట్టణ అద్యక్షులు బొద్దులూరు మల్లికార్జుననాయుడు,కలిచేటి ప్రభాకర్,రాంజోగి నాయుడు, పులిపాటి వెంకటరత్నం నాయుడు, సుదాకర్‌రెడ్డి, బక్కయ్యనాయుడు,కోడూరు పెంచల భాస్కర్‌రెడ్డి,వెన్నపూస రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని నాశనం చేసింది జగన్



**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని అందులో ఎలాంటి అబద్ధం లేదని ఇది జగమెరిగిన సత్యమని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ స భ్యుడు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం నగరంలోని 53, 54 డివిజన్లలో బాబుష్యూరిటీ- భవిష్య త్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణతో పాటు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి చేసింది వైసీపీ నాయకులేనని చెపుతున్నారని, వారు రాత్రి కలలు కని పొద్దునే ఆ కలలు నిజమని పచ్చి అబద్ధాలని చెపుతారని ఇప్పటికే నగర ప్రజలు అర్థం చేసుకున్నాం న్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నెక్లెస్‌రోడ్డు, బారాషాహిద్ దర్గా ఇలా అన్నీ అభివృద్ధి చేసిందని చెప్పడం వారికి పరిపాటిగా మారిందన్నారు. నగరాన్ని దోమల రహితంగా తీర్చిదిద్దేందుకు నగరంలో గతంలోనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పనులు చేసింది ఎవరో ప్రజలకు తెలుసని మేము ఒకరిని విమర్శించాల్సి న అవసరం లేదన్నారు. చంద్రబాబు సీఎం అయిన వెంటనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మేము రాజకీయాల్లోకి వచ్చింది సంపాదన కోసం కాదని, ప్రజా అభివృద్ధి, వారి సంక్షేమమే మా ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీరంగనాధుని రధోత్సవం

### -నయనానంధకరంగా ఎదురుకోలు -స్వామివారిని దర్శించి తరించిన భక్తులు



**నెల్లూరు,మార్చి27 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రంగనాయకులపేటలో వెలసిఉన్న శ్రీ రంగనాధస్వామి వారి రధోత్సవ వేడుకలు బుధవారం భారీ భక్తజనసందోహం నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంనుండి ఊరేగింపుగా వచ్చి స్వామి వారు రధాన్ని అధిరోహించారు.అర్చక స్వాముల స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు, ఈఓ,లు రధానికి గుమ్మడికాయను దిష్టితీసిన అనంతరం భక్తులు రధోత్సవాన్ని ప్రారంభించారు. గోపురం వీధి,ఆలయ మాడవీదులు, నాలుగుకాళ్ల మండపం తదితర ప్రాంతాల్లో ఈ రదోత్సవం వేడుకగా సాగింది.

మధ్యాహ్నం నాలుగుకాళ్ల మండపం ప్రాంతంలో అత్యంత వైభవోపేతంగా సాగుతెన్న రంగనాధుని తిరు ణాలను వీక్షించేందుకు వేదగిరి లక్ష్మీనం సింహస్వామి వారు వేంచేసి తిల కించారు. ఈ సంద ర్భంగా నిర్వహిం చిన ఎదురుకోలు ఘట్టం భక్తులను విశే షంగా ఆటక్టుకుంది. ఈ ఉత్సవాల్లో విజయా డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొని స్వామి వారికి పటు ్టవస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి, ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు మాట్లాడుతు గత ఐదు రోజులుగా స్వామి వారి ఉత్సవాలను వైభంగా నిర్వహించటం జరుగుతుంద న్నారు.



నేడు రధోత్సవానికి నెల్లూరు నగరంతో పాటూ ఇతర జిల్లాల నుండి కూడా భక్తుల విశేషంగా పాల్గొన నుండటంతో అవాంచనీయ సంఘటలను జరుగకుండా అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. రధోత్సవ సవయంలోరద్దీని నిలువరిచేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయటం జరిగిందని, కార్పోరేషన్ సిబ్బంది ఆద్వర్యంలో పారిశుద్యం, మంచినీరు ఏరా ్వటుచేయటం జరిగిందన్నారు. అత్యవసర వైద్యసదుపాయాలను కల్పించామన్నారు. ఈ ఉత్సవాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అవ్వటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రంగనాధుని భక్త బృందం, ఆలయ సిబ్బంది, పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు ఉచితంగా ప్రసాదవితరణ, మజ్జిగ, రస్నా, సీతలపానీయాలను అందజేశారు. ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత విమర్శలు చెయొద్దు

### నామినేషన్ పత్రాలు జాగ్రత్తగా పరిశీలించి ఎలాంటి ఖాళీలు లేకుండా పూర్తిచేయాలి

### ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలుకు సహకరించండి

### జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్



**నెల్లూరు అర్బన్,మార్చి27,ప్రభాతవార్త** ఎన్నికల ప్రచారాల్లో రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయకుండా,భారత ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్ ,రాజకీయపార్టీల ప్రతినిధులు సూచించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్‌విసి హాల్లో రాజకీయపార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సంఘం నిబంధనలు పూర్తిగా అవగాహన చేసుకోవాలని,జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళినిఅమలు చేసేందుకు సహకరించాలని కోరారు.వ్యక్తిగత విమర్శలతో పాటు కుల, మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు.అభ్యర్థులు భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు తేదీలను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాలని,దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ జరగనుండగా,మన రాష్ట్రంలో నాలుగో విడతలో పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు.ఏప్రిల్ 18నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని,ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ,29న నామినేషన్ల విత్‌డ్రా ఉంటుందన్నారు.అభ్యర్థులు ఎవ్వరూ కూడా అసత్యపు ఫిర్యాదులు చేయవద్దని,వాస్తవమైనఫిర్యా దులను చేసి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.సెక్షన్ 127ఏ ప్రకారం ప్రింటింగ్ ప్రెస్‌లో నిర్వహకులు తాము ప్రచురిస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు,ఇతర ప్రచార ముద్రణపై పబ్లిషర్ వివరాలు ముద్రించాలని,అలాగే ప్రింటర్లు తాము ప్రింట్ చేసే ప్రచార అంశాలపై తెలియ జేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 20,41,258మంది ఓటర్లుగా నమోదయ్యారని,వచ్చే నెల 15వరకు ఫామ్6 ద్వారా ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో 6644ఫామ్6 ధరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని,వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న,సమాచారశాఖడిప్యూటీ డైరెక్టర్ సదారావు,రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్‌సీపీ నుండి జి.నారాయణ,టిడిపి నుండి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి,రసూల్,బిజెపి నుండి శ్రీని వాస్, మస్తానయ్య,బిఎస్‌పి పార్టీనుండి శ్రీరామ్,ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై చంద్రబాబు పవన్‌కళ్యాణ్ వ్యాఖిలు అర్ధరహితం



**దుత్తలూరు,మార్చి27,ప్రభాతవార్త** వాలంటీర్ల సేవలు మరువలేనివని ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.దుత్తలూరులోని ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు నేరుగా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందిస్తున్న వాలంటీర్లపై చంద్రబాబునాయుడు,పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు.కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన వాలంటీర్ల వ్యవస్థను గురించి మరొక్క మాట తప్పుగా మాట్లాడితే దేవుడు మిమ్మల్ని క్షమించడని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రతి పథకాన్ని ఇంటింకి చేరుస్తూ ప్రజలకు సేవలు చేసి ప్రజల ప్రాణాలు కాపాడినందుకు వాలంటీర్లను విమర్శిచడం సరికాదన్నారు.అవ్వతాతలకి ప్రతి నెలా 1వ తేదీన పొద్దున్నే తలుపుకొట్టి చిరునవ్వుతో పించన్లు గడపవద్దకే చేరుస్తున్నారన్నారు.చంద్రబాబు దత్తపుత్రుడు పవణ్‌కళ్యాణ్ మీరు ఒక్కసారి ఐదుకోట్లు మంది ప్రజలను అడగిండి,వాలంటీర్లకి చేతులు జోడించి ధన్యవాదాలు చెబుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు భవిత వైసీపీ తోనేసాధ్యం-ఆదాల



**నెల్లూరు రూరల్,మార్చి 27 ప్రభాతవార్త**,వైసీపీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరిక రూరల్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన యువ కార్యకర్తలు బుధవారం సాయింత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో యువ నాయకులు దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపీలో చేరారు.వైయస్సార్సీపీ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన టిడిపి యువ కార్యకర్తలు స్వచ్ఛందంగా వైయస్సార్సీపిలో చేరడం శుభ పరిణామమని నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు.పార్టీలో చేరిన వారిని అభినందిస్తూ మనస్ఫూర్తిగా వైసీపీలోకి సాదరంగా ఆహ్వానిసస్తున్నానని ఆదాల తెలిపారు.భవిష్యత్తులో ఎటువంటి సమస్య వచ్చిన పార్టీతో పాటు తాను అన్ని విధాల అండగా ఉంటానని ఈ సందర్భంగా పార్టీలో చేరని యువకులకు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామి ఇచ్చారు. యువ నాయకులు దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పెద్దలు ఆదాల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు అహర్నిశులు కృషి చేస్తామని పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో వైయస్సార్సీపిలో మూడవ మైలు,నాలుగొవ మైలు నారాయణరెడ్డిపేట,మాగుంట లే ఔట్ కొత్తకాలువ అల్లీపురం ప్రాంతాల నుండి ఆర్కాట్ సుమన్ సతీష్ రమేష్ షకీల్ ఆమెన్ సైఫ్ కిరణ్ వెంకటేశ్వర్లు చంటి తదితరులతో పాటు మరో 25 మంది టిడిపి పార్టీకి చెందిన యువకులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా వైయస్సార్సీపిలో చేరడం జరిగింది.పార్టీలో చేరిన యువకులను నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్,నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోవూరు ని మోడల్ అసెంబ్లీగా తీర్చిదిద్దుతాం



**విడవలూరుమార్చి 27,ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో భగంగా నెల్లూరు అభ్యర్థుల పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు బుధవారం రామచంద్రా పురం పాతూరు గ్రామం నండి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు.రామతీర్థం రామలింగేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులను ఆదుకుంటాం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.కోవూరు ని మాడల్ అసెంబ్లీగా తీరుస్తామన్నారు.అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కేరళ నుండి మత్స్యకారుల దోచుకుంటున్నారని తెలియజశారు.అవినీతి రహితం కోవూరు నియోజకవర్గం గొడవలు కొట్లాటలు,అలాంటివి లేకుండా ప్రశాంతంగా ఉండే విధంగా పట్టణం,పల్లెలను తీర్చిదిద్దానని తెలియజేశారు.మత్స్యకారు మహిళ ప్రశాంతంగా ఉందా,యువతికి ఉద్యోగాల అవకాశాలు ఉన్నాయా..మత్స్యకార సంపాదన దోచేసుకుంటున్న అవినీతిని అరికట్టి నెల్లూరు జిల్లా ఆక్వా రైతాంగాన్నికి కోవూరు కి గుండె లాంటిది కానీ పట్టించుకునే వారు లేరు.చాపలు అమ్ముకోవడానికి సరైన వసతి కూడా లేదా.షిప్పింగ్ ప్లాట్ఫామ్,జెట్టీలు,మార్కెటింగ్ లేదు,మత్స్యకార రైతులు సీడ్ కొనలేకపోతున్నారు.మత్స్యకారులకు వరాషలు వస్తే అనేక ఇబ్బందులు పడుతున్నప్పుడు కూడా ఎవరు కూడా పట్టించుకోవడంలేదని అందుకే నన్ను కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని,ఎంపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించుకోవాలన్నారు.టిడిపి ప్రభుత్వం ఆరు పథకాలను మేనిఫెస్టోలో ప్రవేశ పెట్టడం దీని వలన యువతకు ఉద్యోగ అవకాశాలు,మహిళలకు బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం,అన్నదాతకు సంవత్సరానికి 20 వేలు చొప్పున ఆర్థిక సాయం,ఏడాదికి కుటుంబంలో మూడు సిలిండర్లు,ఉచితం 18 సంవత్సరాలు నిండిన విద్యార్థికి తల్లిఅకౌంట్లో నెలకు 15వందలు,చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఏడాది 20 వేల రూపాయాలు,నిరుద్యోగ కింద మూడు వేల రూపాయలు,ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు,బీసీలకు రక్షణగా పేరుతో పథకాల ప్రవేశ పెట్టడం జరిగింది.కాబట్టి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.అంతకముందు ప్రజలు వేమిరెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం వందమంది వైకాపాకు రాజీనామా చేసి టిడిపిలో వారిని మర్యాదపూర్వకంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అర్జున్ రెడ్డి,పొలం రెడ్డి దినేష్ రెడ్డి,దువ్వూరు కళ్యాణ్ రెడ్డి,బెజవాడ వంధీకృష్ణ రెడ్డి,ఎర్రం రెడ్డి గోవర్దన్ రెడ్డి,ఆవుల వాసు,సత్తివోలు సత్యం రెడ్డి,పాశం శ్రీహరి రెడ్డి,బెజవాడ గోవర్దన్ రెడ్డి,మల్లెశ్వరి,ఎస్ కే రఫి,అయ్యప్ప ఓగు నాగేశ్వరరావు,చేవూరు రాంప్రసాద్,దూది విజయ రాఘవన్,హిమానిభాష,చెముకుల శ్రీనివాసులు,ఏగురు చంద్రారెడ్డి,తాత ప్రభాకర్,ఏటూరు శ్రీహరి రెడ్డి,సేనం శెట్టి వెంకటేశ్వర్లు,చిమల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు రమాదేవి,ఆవుల రవీంద్ర,రవి చంద్ర,పోలిరెడ్డి,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు నాగార్జునాలో ఘనంగా వీడ్కోలు



**పొదలకూరు మార్చి 27 ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని నాగార్జున స్కూల్‌లో బుధవారం రాత్రి పదోవతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటితో పదోతరగతి పరీక్షలు పూర్తి అయిన నేపద్యంలో పాఠశాల ఆవరణంలో కృష్ణా, సుబ్బారావు,జ్యోతి చంద్ర ఆద్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు విద్యార్దులందరు కలలు కనాలని వాటిని సకారం చేసుకునే దిశగా పట్టుదలగా కృషి చేయాలని సూచించారు. భవిష్యత్ చదువులకు ఎంపి చేసుకునే కళాశాల పట్ల విద్యార్దిని, విద్యార్దుల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇన్‌చార్జి అన్నం సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

## వివాహవేడుకలలో కాకర్ల సురేష్



**సీతారామపురం మార్చి 27 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని సంగసానిపల్లి గ్రామంలో టిడిపినాయకులు వెంగలశెట్టి వెంకటేశ్వర్లు, చంద్రమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాస్ వివాహ వేడుకలకు ఉదయగిరి తెలుగుదేశం బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి కాకర్త సురేష్ హాజరై మంగళస్నానం వేడుకలకు పాల్గోని పెండ్డికుమారుడ్ని ఆశీర్వదించారు. పెండ్లి వేడుకలకు హాజరైన బంధువులను ఆప్యాయ తగా పలకరించి స్దానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించి వారి యేగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈకార ్యక్రమంలో కాకర్ల వెంకట సుబ్బానాయుడు, వింజమూరు మండల కన్వనర్ రఘునాదరెడ్డి, సీతారామపురం నాయకులు, కార్యకర్తలు బందుమిత్రులు, తదితరులు పాల్గోన్నారు.

## ఆర్టీసీకి బిట్రగుంట తిరునాళ్ళ ఆదాయం 6.6 లక్షలు



**కావలి, మార్చి 27 ప్రభాతవార్త :** కొండబిట్రగుంట తిరునాళ్ళ సందర్భంగా కావలి ఆర్టీసీ డిపోకు 6 లక్షల 57 వేల 597 రూపాయలు ఆదాయం వచ్చిందని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శుక్ర, శని, ఆదివారాలలో సాధారణ చార్జీలతో 24 బస్సులు నడిపామన్నారు. గత సంవత్సరం కంటే 58 వేల 156 రూపాయలు అధిక ఆదాయం వచ్చిందని తెలిపారు. గతేడాది కిలోమీటరుకు 59.39 రూపాయలు ఆదాయం రాగా ఈ ఏడాది 67.54 రూపాయలు వచ్చిందన్నారు. అంకితభావంతో విధులు నిర్వహించిన ఆర్టీసీ సిబ్బందికి, కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు, భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సోమిరెడ్డి కోడలు శృతి ప్రచారం ప్రారంభం



**మనుబోలు, మార్చి 27, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ వ్యవసాయ మంత్రి, టీడీపీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి టీడీపీ అభ్యర్ధిని గెలిపించాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి విజ్ఞప్తి చేశారు. మనుబోలుకు దక్షిణంగా కండలేరు గట్టున ఉన్న సంగమేశ్వరం దేవాలయం దగ్గర ఉన్న ఎస్టీ కాలనీలో బుధవారం ఉదయం ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఎస్టీ కాలనీలో ఉన్న మహిళలతో మాట్లాడారు. ఈసారి మావయ్య సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తప్పక గెలుస్తారని, కాలనీలో గిరిజన విద్యార్ధులకు బడి, ఇక్కడ సాగునీటి సౌకర్యం ఖచ్చితంగా కల్పిస్తానని హామీ ఇచ్చారు. మీరంతా మావయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా సోమిరెడ్డి శృతి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి సంగమేశ్వర దేవాలయంలో పూజలు చేశారు. అష్టలింగాన్ని దర్శనం చేసుకుని దేవాలయం చుట్టు ప్రదక్షిణలు, పూజలు చేశారు. సాయంత్రం స్థానిక మనుబోలు పడమర వీధిలో ముమ్మరంగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేసి అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, తిరుపతిపార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, తిక్కవరపు శ్రీధర్‌రెడ్డి, మేదరమెట్ల హనుమంతనాయుడు, మేడికొండ రామానాయుడు, కలికి రమేష్‌రెడ్డి, కరియావుల మధునాయుడు, చల్లగిరి ప్రసాద్, కలికి సుధీర్‌రెడ్డి, శివుడు రాజాగౌడ్, దామోధర్‌రెడ్డి, బండికట్టు రవి, పిడూరు సురేష్, రేవంత్, గోరింటి శ్రీనివాసులురెడ్డి, బీజేపీ అధ్యక్షులు పెనమల్లి వెంకటకృష్ణారెడ్డి, జనసేన నాయకులు ఎస్‌కే కరిముల్లా, ఎస్‌కే జహీర్, మహిళా నేతలు పచ్చిపాల భార్గవి, దండు రాజేశ్వరమ్మ, రేణుక, చింతల శేషమ్మ, చింతల విద్య, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో అన్ని ఏర్పాట్లు పూర్తి



**నెల్లూరు అర్బన్, మార్చి27, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని ఆర్‌అండ్‌బి అతిధి గృహాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సందర్శిం చారు .బుధవారం సాయంత్రం ఆర్‌అండ్‌బి అతిధి గృహానికి విచ్చేసిన కలెక్టర్, ఆధునీకరించిన భవనాన్ని పరిశీలించారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు వచ్చేయుచున్న ఎన్ని కల పరిశీలకుల కోసం అతిధి గృహంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఫర్నీచం, ఎయిర్ కండిషనర్స్ , పెయింటి ంగ్, ఇతర మరమ్మత్తు పనులను పూర్తి చేశారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ లవన్న, ఆర్‌అండ్‌బి ఎస్ గంగాధర్, డిఎఫ్ఓ చంద్రశేఖర్, డీఎస్ఓ వెంకటరమణ, ఈఈ మురళీకృష్ణ ఉన్నారు .

## మీ బాధ్యత నారాయణదే



**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం :** మీ సమస్యలు, కష్టాలను తీర్చే బాధ్యత నారాయణదేనని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. బుధవారం నగరంలోని 16వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా రాజ్యసభ సభ్యుడైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలని రమాదేవి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలోని ఏ డివిజనుకి వెళ్ళినా టీడీపీకి అనూహ్యస్పందన వస్తోందన్నారు. నారాయణ చేసిన అభివృద్ధి పనులను ప్రజలు మరచిపోలేదన్నారు. నారాయణ వస్తేనే నగరాభివృద్ధి జరుగుతుందని వారు చెపుతుండడం ఎంతో సంతోషకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి, తాళ్ళపాక అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

## మలిశెట్టిని పరామర్శించిన టిడిపి నేత బీద రవిచంద్ర



**కావలి, మార్చి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తల్లి ఈశ్వరమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు కన్నబాబు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌లు ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మలిశెట్టిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీద వెంట టిడిపి నేతలు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, ఏగూరు చంద్రశేఖర్, మన్నవ రవిచంద్ర, బిట్రగుంట శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కంట్రోల్ రూమ్ వద్ద మొక్కలు నాటిన గ్రీన్ హ్యాండ్స్ సభ్యులు



**కావలి, మార్చి 27 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల పర్వం దేశానికి గర్వకారణమని గ్రీన్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు వేమూరి గాయత్రి తెలిపారు. బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని కావలి అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్షన్ కంట్రోల్ రూమ్ వద్ద గ్రీన్ హ్యాండ్స్ సభ్యులు బుధవారం పూలమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కోట్ల మంది ఓటర్లు పాల్గొనే ఎన్నికల ప్రక్రియలో సిబ్బందికి సంఘీభావంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ అవకాశం తమకు కల్పించిన ఆర్డీవో శీనానాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ హ్యాండ్స్ బాధ్యులు తాతా శైలజ, వేమూరి సువర్ణ, బొగ్గవరపు శ్రీలక్ష్మి, అనుమాలశెట్టి కామాక్షి, పబ్బిశెట్టి రాజేశ్వరి, నిహాల్, టి.నేహశ్రీ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవం




**అల్లూరు, మార్చి 27 ప్రభాతవార్త :** అల్లూరు ఆర్‌డిఆర్ కాలనీలో వున్న మహిళల గురుకుల పాఠశాల(నార్తు ఆమలూరు, అల్లూరు) వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఈ పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి.రమణప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ కె.అక్కరరావు, ప్రిన్సిపాల్ బాలికల స్కూలు కొండలరావులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. గురుకుల పాఠశాలలో చదివిన వారు మంచి ఉద్యోగాలలో స్థిరపడి గురుకుల పాఠశాలకు సహకారం అందించాలని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజి నెల్లూరు అసోసియేట్ ప్రొఫెసర్, కె.భాస్కర్, అల్లూరు ఎంఇవోలు రవీంద్ర, ఎస్.సునీత, నెల్లూరు ఎస్ఆర్‌కె స్కూలు కరస్పాండెంట్ టి.కృష్ణమూర్తి, ఆర్‌కె హైస్కూలు హెచ్‌యం గంగిరెడ్డి, డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ పాండురంగనాథ్, అల్లూరు ఎస్ఐ టి.శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఆత్మకూరు యం.రమ్యశ్రీ, ప్రిన్సిపాల్ మహ్మదాపురం పి.పరమేశ్వరరావు, గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలిగిరికి వచ్చిన బొల్లినేని;బొల్లినేని కార్యాలయానికి క్యూకట్టిన నాయకులు, కార్యకర్తలు.



**కలిగిరి, మార్చి27, ప్రభాతవార్త ;** ఉదయగిరి టిడిపి సీటు బొల్లినేనికి కాదనియన్నారై కాకర్ల సురేష్‌కు అదిష్టానం ప్రకటించడంతో బొల్లినేని ఒకింత కినుకు వహించారు. విషయం తెలుపుకున్న అధిష్టానం బొల్లినేని వెకట రామారావుకు ఉపాద్యక్ష పదవి ఇచ్చి బుజ్జగించిన సంగతీ విదితమే. కానీ బొల్లినేనికానీ ఆయన అనుచరవర్గంకానీ ప్రపూర్తి స్తాయిలో సురేష్‌తో కలిసి పనిచేస్తున్నట్లు లేదని పార్టీవర్గాలు గుసగు సలాడుతున్నాయి. అయితే సురేషకూడా బొల్లినేనికి సరైన గౌరవం ఇవ్వనందునే ఇలాజరు గుతుంద నికూడా వినికిడి. ఇది ఇలా ఉంటే బుదవారం పలుశుభకార్యక్రమాలకు హాజరయ్యే క్రమంలో రామారావు కలిగిరికి వచ్చినట్లు తెలుసుకున్న 8మండలాలనాయకులు ఆయనతో సమావేశమైనారు. అయినా నాయకుడుమాత్రం ఎక్కడా రాజకీయాలు ఎత్తకుండా తానువచ్చి శుభకార్యక్రమాలు హాజరై వెళ్లిపో యినారు. ఈ సమావేశానికి కలిగిరి టిడిపిఅధ్యక్షులు బిజ్జం క్రిష్టారెడ్డి, మెట్టుకూరి రామిరెడ్డి, ఒంటేరుజైచంద్రారెడ్డి, కాకు మహేష్ పలువురు నాయకులు హాజరైనారు.

## దుత్తలూరు చెక్‌పోస్టులో తనిఖీ నిర్వహించిన సిఐ వి.గిరిబాబు



**ఉదయగిరి(దుత్తలూరు), మార్చి27, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన దుత్తలూరులోని నాలుగు కూడలి రోడ్డులో చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు సిఐ వి.గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలోనికి ఎలాంటి అక్రమ నగదు, మద్యం రాకుండా జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో కావలి డిఎస్పీ వెంకటరమణ సూచనలతో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ దుత్తలూరు పోలీస్‌స్టేషన్ ఎస్సై ఉమా మహేశ్వర్‌కి తగుఆదేశాలు, సూచనలు చేశామని ఆయన అన్నారు. నాలుగు కూడలి రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో ప్రతి వాహనాన్ని తనిఖీచేస్తున్నామిన, ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేస్తున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకిరంచాలని ఆయన కోరారు. అక్రమ నగదు, మద్యం తరలిస్తూ పట్టుబడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దుత్తలూరు మండల పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపింది టిడిపి



**కావలి, మార్చి 27 ప్రభాతవార్త :** మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపింది తెలుగుదేశం ప్రభుత్వమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. కావలి ముసునూరు టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో బీద మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మత్స్యకారులకు అండగానే వుందన్నారు. వైసిపి పాలనలో అధికారులు మత్స్యకారుల్ని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వ పాలనలో ఇలాంటి పరిస్థితి చూడలేదన్నారు. మరో 50 రోజులు ఓపిక పడితే మత్స్యకార గ్రామ సమస్యలన్నింటిని పరిష్కరించుకోవచ్చునన్నారు. అభివృద్ధి చేసుకోవవచ్చునన్నారు. టిడిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల్ని గెలిపించుకుంటేనే అభివృద్ధి వుంటుందన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. మత్స్యకారులందరూ ఏకతాటిపై నిలబడి టిడిపి అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబును గద్దెనెక్కిస్తే అభివృద్ధి వుంటుందన్నారు. యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. చంద్రబాబు శంఖుస్థాపన చేసిన ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టుతో అనేక ఉపాధి అవకాశాలు రాబోతున్నాయన్నారు. మత్స్యకారులకు స్థానికంగా ఉపాధి లభించబోతుందన్నారు. ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం కల్పించాలన్నారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల వైసిపిలో వుండి అనేక ఇబ్బందులు పడ్డానన్నారు. సామాన్య కార్యకర్త కంటే ఘోరంగా అవమానించారన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అనేది వైసిపి పార్టీలో వుండదన్నారు. అవినీతి, అరాచకం, దోపిడీలే వుంటాయన్నారు. కావలిలో గుంటలు, కాలువలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలు అనేవి లేకుండా మొత్తం చదరం చేసి లేఅవుట్లు వేయడం జరిగిందన్నారు. అక్రమ లేఅవుట్లు రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండిపడుతుందన్నారు. బిసిల అభివృద్ధి, అభ్యున్నతి ఒక్క టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. కావలిలో ప్రశాంత వాతావరణం రావాలంటే కావ్య కృష్ణారెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డిని గెలిపించాలన్నారు. జిల్లా నేత మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో దోపిడీ అరాచకాలకు అడ్డుఆపు లేకుండా పోయిందన్నారు. కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. ఈ దుర్మార్గం అరాచక పాలన పోయి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు బీద గిరిధర్, కండ్లగుంట మధుబాబునాయుడు, పలగాటి శ్రీనివాసులురెడ్డి, మాలేపాటి నాగేశ్వరరావు, కొండూరు పాల్‌శెట్టి, మత్స్యకార కాపులు, మత్స్యకారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇలాంటి నిబంధనలు గతంలో ఎన్నడూ లేవు



**నెల్లూరుఅర్బన్, మార్చి27, ప్రభాతవార్త :** జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ బుధవారం నెల్లూరులోని కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశం, తెలుగుదేశం పార్టీ తరుపున పాల్గొన్న తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని కానీ, కార్యకర్తలు కరపత్రాలు పంపిణీకి అనుమతి తీసుకోవాలనే నిబంధన తెచ్చారు. గత డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కూడా ఇటువంటి నిబంధనలు లేవని, ఈ నిబంధనల వలన అన్ని రాజకీయ పార్టీలకు కూడా ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. వెంటనే ఈ నిబంధనలు సడలించాలని అదేవిధంగా సువిధ యాప్‌లో ఉన్న సాంకేతిక సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ఇచ్చిన సూచనలు అన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నుండి నెల్లూరు ఐటిడిపి అధ్యక్షులు షేక్.రసూల్ వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లిలో కురుగొండ్లచే బాబు షూరిటీ..భవిష్యత్ గ్యారెంటీ

**చెర్లోపల్లి(రాపూరు), మార్చి27ప్రభాతవార్త :** మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో బుదవారం సాయంత్రి వెంకటగిరి మాజీ యంఎల్‌ఎ కురుగొండ్ల రామకృష్ణ బాబు గ్యారెంటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ, శంఖారావం, తో పాటు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యేకు గ్రామ నాయకుడు దువ్వూరు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వెల్లి బాబు షూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల వివరాల కరపత్రాలను ప్రజలకు ఆందజేస్తూ, వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరంఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టం అభివృద్ది చెందాలంటే తప్పని సరిగా తెలుగుదేశం పార్టీకిఓటు వేసి వెంకటగిరి నియోజకవర్గం అభ్యర్ధిగా కురుగొండ్ల సాయిప్రియను గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగారాపూరు మైనారిటీ నాయకులు షేక్ గౌస్ ఆద్వర్యంలో సుమారు 25 కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలుటిడిపిలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడు ఆధికారంలోకి వచ్చిన వెంటనే చేయబోయే అభివృద్ది కార్యక్రమాలను, సంక్షేమ పధకాలవివరాలను ప్రజలకు పార్లమెంట్ బిసి సెల్ ఆధ్యక్షుడు సదాశివం వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపిఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, రాష్ట, తిరుపతి పార్లమెంట్‌అనుబంధ విభా అధ్యక్షులు, టిడిపి మండల అనుబంధ కమిటి, రాపూరు పట్టణ కమిటీ ఆధ్యక్షుడు, అనుబంద విభాగ కమిటీ నాయకులు, పట్టణ యువత, ఐటిడిపి ,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, జనసేన నాయకులు, మహిళా నాయకులు పాల్గోన్నారు.

## 29న జరిగే చంద్రబాబు సభను విజయవంతం చేయండి



**ఉదయగిరి, మార్చి27, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని టిడిపి కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29వ తేదీ వింజమూరులో జరిగే చంద్రబాబునాయుడు ప్రజాసంకల్పం మహాసభకు నియోజకవర్గ నలుమూలల నుండిప్రతి ఒక్కరూ తరలి రావాలని ఉదయగిరి టిడిపి శాసనసభ అభ్యర్ధి కాకర్ల సురేష్ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. మహిళలు, తెలుగుదేశంపార్టీ, బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పాల్గొని కనివిని ఎరుగని రీతిలో సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## జనసేన కృష్ణాపెన్నాప్రాంతీయ కమిటి సభ్యురాలిగా నాగరత్నం ఎంపిక



**నెల్లూరు, మార్చి27 ప్రభాతవార్త-విద్య :** జనసేన పార్టీ వీరమహిళా విభాగం కృష్ణా పెన్నా ప్రాంతీయ కమిటి సభ్యురాలిగా నెల్లూరు నగరానికి చెందినజి.నాగరత్నం యాదవ్ ఎంపికైయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఆమె ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వద్దనుండి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కష్టపడిన వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుంది అనేందుకు తానే నిదర్శమన్నారు. వీరమహిళగా ఉంటూ సామాన్య కార్యకర్తలాగా పార్టీకోసం పనిచేసి అనేకమంది మహిళలను పార్టీలో చేర్చటం జరిగిందన్నారు. నేడు తన సేవలకు గుర్తించి పదవి ఇవ్వటం సంతోషంగా ఉందని, ఈ పదవి తనకు వచ్చేందుకు కృసిచేసిన కొణిదల నాగబాబు, జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా 2కె24 అథ్లెటిక్ మీట్



**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 2కె24 అథ్లెటిక్ మీట్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఈ మీట్‌ను ముఖ్యఅతిథిగా జవహర్ భారతి కళాశాల ఫిజకల్ డైరెక్టర్ డాక్టర్ పుట్టంరెడ్డి ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్, గేమ్స్ విద్యార్థిని,విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంచడంతో పాటు శారీరక దృఢత్వం, జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందన్నారు. అనంతరం క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. రన్నింగ్ రేస్,డిస్కస్‌త్రో, త్రోబాల్, జావెలిన్ త్రో క్రీడలను నిర్వహించారు.గెలుపొందిన వారికి క్రీడా దినోత్సవం రోజు బహుమతులను ప్రధానం చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఎ.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**నెల్లూరు టౌన్, మార్చి 27, ప్రభాతవార్త :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన బడికల వేణుగోపాల్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ వర్కింగ్ చైర్‌పర్సన్ వైకుంఠం రామకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం నెల్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్, పీఓఎన్ఐసీ, సీహెచ్ సమతలకు సంయుక్త వినతిపత్రాన్ని అందజేశారు. నెల్లూరు జిల్లా కందుకూరు డివిజన్ వావిలేటిపాలెం మండలం కొండసముద్రం గ్రామానికి చెందిన వేణుగోపాల్ జగిత్యాల జిల్లా మలాల్యల మండలం ముత్యంపేట గ్రామం దిగువ కొండ దిబ్బకు గత కొంతకాలంగా వలస కూలీలుగా వెళ్లి జీవనం సాగిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఇటీవల సహచర కూలీలను వెంటబెట్టుకుని మోటార్ బైక్‌పై కూలీ పనులకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో వేణుగోపాల్ మృతి చెందాడని ఆయన వివరించారు. ఆయనకు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని వేణుగోపాల్ మృతితో ఆ కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు చిన్నారులు ఇద్దరిని చదివించాలని, భార్యకు జీవనోపాధి కల్పించి అన్ని విధాల ఆదుకోవాలని ఆయన ఆ వినతిపత్రంలో కోరారు. అలాగే ఏప్రిల్ నెల 14వ తేదీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ మిషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని బాలసదన్‌లో పిల్లల మధ్య నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు డైరక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల తోటపల్లిగూడూరు మండలం కొత్తకోడూరుకు చెందిన రాయపు నాగమ్మ అనే 90ఏళ్ల వృద్ధ మహిళ ఇంటి నుంచి తప్పిపోగా సమాచారాన్ని అంబేద్కర్ మిషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ఇందుకూరుపేట సీడీపీఓ-2 సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలతో గాలింపు చర్యలు చేపట్టి సత్వరమే ఆ వృద్ధ మహిళను ఇంటికి చేర్పించినందుకు పీడీ హేన సుజన్‌కు రామకృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపవద్దు



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** క్షయ వ్యాధి సోకిన రోగులు ప్రభుత్వం ద్వారా అందించే ఖరీదైన మందులను క్రమం తప్పకుండా వాడుకుంటే ఈ వ్యాధి సులువుగా నయం అవుతుందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు సచివాలయం పరిధిలో బుధవారం ఎఫ్ఈసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధికి సంబంధించి ఎంతో విలువైన మందులు కేవలం ప్రభుత్వ ఆస్పత్రిలో మాత్రమే లభిస్తాయన్నారు. ఈ వ్యాధిగ్రస్తులు ఈ వ్యాధికి సంబంధించిన మందులను క్రమం తప్పకుండా వాడుకుంటే సులువుగా నయం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆయన పలువురు బెడ్‌పై ఉన్న రోగుల ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## గీతాంజలిలో టెక్ ఫెస్ట్ 2కె24 నేడు



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 8వ తేది టెక్ ఫెస్ట్ 2కె24, 30వ తేది కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం జరిగే టెక్ ఫెస్ట్ 2కె24లో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎక్స్‌ఫో, క్విజ్ వంటి పలు రకాల ఈవెంట్‌లు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ బక్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కుమార్ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కూడా అందజేయడం జరుగుతుందని ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ టి. రవికుమార్ తెలిపారు.

## ఆదూరు బద్రీనాథ్ టీడీపీలోకి



**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం :** వెంకటా చలం మండలం, కనుపూరుకు చెందిన వైసీపీ నేత ఆదూరు బద్రీనాథ్ బుధ॰వారం నగరం లోని వేదాయ పాళెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యు డు, మాజీమ ంత్రి సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి కార్యాలయంలో, వైసీపీ వార్డు సభ్యులైన బొమ్మి చిన్నభయ్య, తిరువీది రమేష్, చెరుకూరు మల్లికార్జునలతోపాటు కనుపూరు జ్యోతినగర్ యూత్ ఎస్టీ కాలనీ యూత్, గిరిజన కాలనీ, ఎస్సీ కాలనీల నుంచి 150 కుటుంబాలు సోమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ సోమిరెడ్డి పసుపు కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. అదేవిధంగా ఆ మండలంలోని చౌటపాళెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు పెంచలనాయుడు ఆ పార్టీని వీడి సోమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాడు. ఆయనతోపాటు ఆ గ్రామంలోని నాయకులు కోదండరామనాయుడు, సతీష్‌నాయుడు, శ్రీనివాస్‌నాయుడులు చేరారు. అలాగే తోటపల్లిగూడూరు మండలం, వెంకన్నపాళెం గ్రామానికి చెందిన 32 కుటుంబాలు వైసీపీని వీడి సోమిరెడ్డి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజాయాదవ్, ఉప్పలపాటి ధనుంజయనాయుడు. వల్లూరు రమేష్‌నాయుడు, అమర్నాథ్, సాయినాయుడు, రాజశేఖర్, వెంకటేశ్వర్లునాయుడు, వంశీ, బాలశివ, ఖాదర్, కళ్యాణం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 వరకు ఓటు నమోదుకు అవకాశం




**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** యువత ఎవరైనా 18 సంవత్సరాలు నిండి ఇంకా ఓటు నమోదు చేసుకోకపోతే అటువంటి వారికి ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 15వ తేది వరకు అవకాశం కల్పించిందని స్వీప్ నోడల్ అధికారి రత్నం తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు, కోవూరు మండలా ల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం యువతకు ఓటుపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారుప్రభుత్వ డిగ్రీ కళాశాలలోడిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది అత్యంత కీలకమని , దీనిని దృష్టిలో పెట్టుకుని యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయాలని ఈ సందర్భంగా ఆయన కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ ఎన్. రవిశంకర్‌రెడ్డి, ఏపీఎం కె. హరి, సీఆర్‌పీ మల్లేశ్వర్‌రెడ్డి, సీసీ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**సైదాపురం,మార్చి 27 , ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సైదాపురం ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ కోసం ప్రజల్లో విశ్వాసం కల్పించేందుకు సైదాపురం మండలంలో క్రిటికల్‌గా ఉన్న రామసాగరం, సైదాపురం, గిద్దలూరు, కలిచేడు, మర్లపూడి గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ దళాలతో కలిసి బుధవారం కవాత్తు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు భయాన్ని వీడి నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం :** పార్టీలో కొత్తగా చేరినవాళ్ళు అందరూ కలిసికట్టుగా పనిచేసి రూరల్ నియోజ కవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచిం చాడు. బుధవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 17, 36వ డివిజన్లకు చెందిన యవత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నన బావన ప్రజల్లో ఉందన్నాడు. 57శాతం ఓట్లతో 160 సీట్లు, 25 పార్లమెంటు స్థానాలను టీడీపీ జనసేన బీజేపీల కూటమి కైవసం చేసుకుంటుందన్నాడు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, అబ్దుల్‌రసూల్, చెంగలపటుయట శేఖర్, అబూబకర్, బాపనపల్లి శశిధర్, సుత్తు, సంహాచలం, గజరా నరేష్, నగిరి శేఖర్, నందిపాటి మల్లి, గుంజి శ్రీనివాసులు, ఉప్పు చెంచురామయ్య, పంత్రంగి అజయ్, వల్లెపు బాబు, శివప్రసాద్, వల్లం విజయ్, ప్రశాంతి, హరి, ఏడుకొండలు, మురళి, రవిచంద్ర, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** రాత్రి వేళల్లో రహదారిపై మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన చోదకులపై శాఖపరంగా కఠినచర్యలు తప్పవని కోవూరు సీఐ శ్రీనివాసరావ్ పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సర్కిల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక దృష్టిసారించి గుర్తించి వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామన్నారు. మద్యం సేవించి రాత్రి వేళలో వాహనాలు నడిపితే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లోమద్యం సేవించి వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. . గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే అటువంటి వారి సమాచారాన్ని సమీపంలో ఉన్న పోలీస్‌స్టేసన్‌కు చేరవేయాలన్నారు

## పసుపులేటి గూటికి చేరిన అన్నగారిపాళెం మాజీ ఎంపిటిసి సుధాకర్



**కావలి రూరల్, మార్చి 27 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ మాజీ ఎంపిటిసి, వైసిపి నేత బయ్యా సుధాకర్ వైసిపిని వీడి కావలి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్‌కు మద్దతు తెలుపుతూ ఆయన సమక్షంలో పసుపు లేటి గూటికి చేరారు. బయ్యా సుధాకర్‌కు కండువ వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బయ్యా సుధాకర్ మాట్లాడుతూ పసుపులేటి సుధాకర్‌కు అండగా వుంటానని తెలిపారు.రానున్న ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం పసుపులేటి కావలి రూరల్ మండల ఇన్‌చార్జ్ షేక్ బాబు, శ్రీను, టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మరికొంత మందికి కండువాలు వేసి ఆహ్వానించారు.

## రంగడి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం :** ఆ రంగనాథస్వామి ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొం గూరు నారాయణ సతీమణి రమాదేవి ఆకాంక్షిం చారు. బుధవారం నగరంలోని రంగనాయకుల పేటలో తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహోత్సవాల్లో రమాదేవి పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా 6వ డివిజనులోని శెట్టి గుంటరోడ్డులో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసి భక్తులకు అన్నదానం, శీతలపానీయాలను పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి పాల్గొని శిబిరంలో ఏర్పాటు చేసిన రంగనాథస్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రహోత్సవాల్లో భాగంగా గత పదేళ్ళ నుంచి టీడీపీ శ్రేణులు సేవా కార్యక్రమాలను చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, కొండా ప్రవీణ్, గుత్తా అన్నపూర్ణ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మల్లవరపు



**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం :** కందుకూరు ప్రాంతానికి చెందిన మాజీ జడ్పీటీసీ మల్లవరపు సుబ్బారెడ్డి అలియాస్ కరెంటు సుబ్బారెడ్డి, వైసీపీని వీడి టీడీపీలో చేరారు. బుధవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వీపిఆర్ నివాసంలో, రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఆయనకి వీపిఆర్ టీడీపీ పార్టీ కండువాని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాడు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపుకి కృషి చేస్తానన్నాడు.

## విద్యార్థినులకు శానిటైజర్ ప్యాడ్స్ పంపిణీ




**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో బాలికలకు శానిటైజర్ ప్యాడ్లను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు గోవ బాలశైలజ మాట్లాడుతూ బాలికలలో శారీరకంగా వచ్చే మార్పులకు వారికి శుభ్రత, ఆరోగ్యం కోసం శానిటైజర్ ప్యాడ్లు తమ సంస్థ సహకారంతో ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. వాటి వల్ల ఉపయోగాలు తెలియజేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థ బాలికలకు శానిటైజర్ ప్యాడ్లు ఉచితంగా అందించడం పట్ల నిర్వాహకురాల్ని అభినందించారు.

## శిక్షణలో నేర్చుకున్న అంశాలపై దృష్టి పెట్టాలి



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** పశు సంవర్ధక శాఖ సహాయకులుగా బాధ్యతలు స్వీకరించిన వారు శిక్షణలో నేర్చుకున్న అంశాలపై పూర్తిస్థాయిలో పట్టు సాధిం చాలని డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సురేష్ అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల లో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పశు సంవర్ధక శాఖ సహాయకులుగా వారి వారి పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు పశు సంవర్ధక శాఖ పథకాలపై అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా మేలుజాతి పశు ఉత్పత్తిపై పాడి రైతులకు అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఏప్రిల్ 1వ తేది నుంచి మే 15 వరకు వెటర్నరీ పాలిక్లినిక్ క్యాంపులో ఈ శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, తదితరులు ఉన్నారు.

## ఏఎస్‌పేటలో టిడిపి భారీ బహిరంగ సభ నేడే



**అనుమసముద్రంపేట,మార్చి27,ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండల కేంద్రంలో టిడిపి నాయకులు నంది వివేకానందరెడ్డి , రమేష్‌నాయుడు, డాక్టర్ షేక్‌ఖాజామియా, సుధాకర్‌రెడ్డి, వాకిచర్ల బాబు, ఖాదర్‌బాషా, మాధవరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార సభ గురువారం సాయంత్రం నిర్వహించనున్నట్లు తెలిపారు. టిడిపి నాయకులు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, పలువురు జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను వారు బుధవారం పరిశీలించారు. సుమారు 3వేల మంది మండల ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కాటంరెడ్డి నర్శింహారెడ్డి తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

## మహిళలను ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదు



**నెల్లూరు మార్చి 27, ప్రభాత వార్త-వైద్యం :** మద్యపాన నిషేదం చేస్తానని చెప్పి మాట తప్పి నాసిరకం మద్యంతో ఎంతో మంది అనారోగ్యం పా లు చేయ డమే కాకుండా, ఎం దరో ఆడపడుచుల తాళి బొట్లును తెంపిన జగన్‌కి ఓటు అడిగే హక్కు లేదని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతిలు తెలిపారు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మధు, రేవతిలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యాన్ని నిషేదించి ఓటు అడుగుతామన్న వైసీపీ నేతలు ఏ ముఖం పెట్టుకుని ఓటు అడగడానికి వస్తారని ప్రశ్నించారు. నాసిరకం మద్యంతో రాష్ట్రవ్యాప్తంగా 35లక్షలమందిని ఆరోగ్యాల్ని నాశనం చేశారని విమర్శించారు. ఆ మందును వేలాది మంది ప్రాణాలు కోల్పోయన్నారు. కరెంటు బిల్లులు, నిత్యావరస ధరలు, పెట్రోలు, డీజల్‌ల ధరలను విపరీతంగా పెంచి, సామాన్యులు ఏ వస్తువుని కూడా కొనుగోలు చేసే పరిస్థితి కరువైందన్నారు. యువత ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తానని చెప్పి, ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగాన్ని ఇవ్వకుండా, యువత ఉద్యోగాలకు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్ళే స్థితికి తీసుకొచ్చి వారిని మోసం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. ఎన్నికలకు ముందు కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని ఆ మాటని మరిచిపోయాడని ఆయనకి ఎందుకు ప్రజలు ఓటు వేయాలని వారు ప్రశ్నించారు. జగన్ పాదయాత్రలో చెప్పిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపి, టీడీపీని అధికారంలోకి తీసుకొస్తేనే మన, మన బిడ్డల భవిష్యత్తుతోపాటు, రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఈ సమావేశంలో కొమారి విజయమ్మ, బివి లక్ష్మి, శ్రీదేవి, మంగమ్మ, కమ్మ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో వైసీపీకి ఎదురు దెబ్బ?

**విడవలూరు,మార్చి 27,ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు టిడిపిలో చేరడంతో వైసీపీ ఎదురు దెబ్బ పడే అవకాశాలు ఉన్నాయని ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.కోవూరు ఉమ్మడి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పార్టీలోకి రావడంతో సమీకరణలు మార్పులు చేరుకున్నాయి.బుచ్చి రెడ్డిపాలెంలో కోపరేట్ బ్యాంక్ మాజీ చైర్మన్ సురా శ్రీనివాసులురెడ్డి,జొన్నవాడ మాజీ ఆలయ చైర్మన్ పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు,ఎర్రం రెడ్డి గోవర్దన్ రెడ్డి,ఇందుకూరుపేట మండలం వైసీపీకి కీలకమైన నాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి,కోవూరు మండలంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి,కొడవలూరు మండలంలో కొందరు,విడవలూరు మండలంలో మాజీ ఏఎంసీ చైర్మన్ విజయభాసు రెడ్డి,మాజీ ఎంపీపీ ఒగు నాగేశ్వరరావు,పాశం శ్రీహరి రెడ్డి,బెజవాడ గోవర్దన్ రెడ్డి,వంశీకృష్ణా రెడ్డి,ఏగురు చంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ అయ్యప్ప,మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎస్ కే రఫీ,ఆవుల వాసు,ఎంపీటీసీ తాత ప్రభాకర్ భార్య,సర్పంచులు టిడిపిలో చేరడంతో కోవూరులో జరగనున్న ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయే అవకాశం ఉందని టిడిపి నాయకులు వెల్లడిస్తున్నారు.కోవూరు లో టిడిపి అభ్యర్థి గెలుపు తథ్యం విజయడంకా మోగిస్తామని సభల్లో టిడిపి నేతలు తెలుపుతున్నారు.టిడిపి వైకాపా మధ్య జరిగే ఎన్నికల గెలుపులో ఎవరు పట్టం కడతారో వేచి చూడాల్సిందే

## అల్లూరులో ప్రచారం హోరెత్తిస్తున్న తెలుగుదేశం పార్టీ



**అల్లూరు, మార్చి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరులో టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్ద గల సత్తా నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో సంక్షేమాన్ని, అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. టిడిపి మ్యానిఫెస్టోను తెలియజేశారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పలగాటి శ్రీనివాసులురెడ్డి, తిరివీధి అనూరాధ, బండి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట వెంకటేశ్వర్లురెడ్డి, నజీర్‌బాషా, అలగర రమణయ్య, వేగూరు శ్రీనివాసులు, కావలి జగన్మోహన్‌రావు, చెంతాటి రాజశేఖర్‌బాబు, మేడా శ్రావణ్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి



**కోవూరు, మార్చి 27 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరగనున్న పీవోలు, ఏపీవోలకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించి రిసోర్స్ పర్సన్‌లకు బుధవారం కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన నియమ నిబంధనల మేరకు పీవోలకు, ఏపీవోలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా ఈ శిక్షకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పీవోలు, ఏపీవోలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ విషయంలో మినహాయింపు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఈఆర్‌వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, ఏఈఆర్‌వో , కోవూరు తహసీల్దార్ విజయశ్రీ,: కోవూరు సీఐ శ్రీనివాసరావు, ఈవీఎం నోడల్ అధికారి , ఇందుకూరుపేట తహసీల్దార్ జి. రమేష్, బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీకోదండరాముని మహా కుంభాభిషేకం



**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోనేటిమిట్టన కొలువైవున్న శ్రీకోదండరామస్వామి వారి సన్నిధిలో మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది . బుధవారం ఉదయం పూర్ణాహుతి సంకల్పం, అష్టబంధన మహా సంప్రోక్షణ,భక్తులకు దర్శనభాగ్యం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.మహా కుంభాభిషేకం అనంతరం భక్తులపైన అర్చకులు సంప్రోక్షణ తీర్థ జలాలు చల్లారు. హోమాలలో భక్తులు హోమ ద్రవ్యాలు వేసి భక్తి శ్రద్ధలతో శ్రీకోదండరాముని,శ్రీలక్ష్మీ అమ్మవారిని, శ్రీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ వారు అన్న ప్రసాద వితరణ చేశారు.

## సంక్షేమపథకాల రథసారది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**సీతారామపురం మార్చి 27 ప్రభాతవార్త** ప్రభుత్వ సంక్షేమపథకాల సారధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నెమళ్ళదిన్నె,జయపురం,దేవిశెట్టిపల్లి పంచాయితీలలో ఆయన విజయ సంకల్పయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రస్తుతం అందుతున్న ప్రభుత్వ పథకాల లబ్ది యదావిధిగా కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అందరు ఆదిరించాలన్నారు. ఎంఎల్ఏగా తనను,ఎంపిగా విజయసాయిరెడ్డిని గెలిపిస్తే నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి గతంలో చేసిన అభివృద్ధి కంటే మరింత అభివృద్ధి చేస్తామన్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరువాత ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి రెండోవ స్దానంలో ఉన్నారని అటువంటి వ్యక్తిని ఎంపిగా గెలిపించుకుంటే రాష్ట్రంలోనే ప్రాధాన్యత గల నియోజకవర్గంగా ఉదయగిరి ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి , పిసి అల్లూరు రాజు , చెరుకుపల్లి రమణారెడ్డి, చింతంరెడ్డి సుబ్బారెడ్డి,ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, పాలకొలను వెంకటరామిరెడ్డి,వెంకటరెడ్డి, పొటి్ట రామచంద్రయ్య,రేనాటి రమణయ్య, సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి,దుర్గాప్రసాద్‌యాదవ్,నాయకులు రేనాటి సుధాకర్‌నాయుడు,బసిరెడ్డి కృష్ణారెడ్డి,కల్లూరు రా జారెడ్డి, కలివెళ ఎలిషకుమార్,గొల్లపల్లి మార్కు, పిడుగు నవీన్ రాకేష్,కనమర్లపూడి పవన్‌కుమా ర్,శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

## మురళీ మిత్రమండలి టిడిపిలో చేరడం అభినందనీయం



**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి టిడిపి టికెట్ కేటాయించడం,బుచ్చిరెడ్డిపాళెంలో ఇంత పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేసి భువనేశ్వరం మురళీకృష్ణా మిత్రమండలి,గుత్తా శ్రీనివాసులు, బెల్లంకొండ లక్ష్మయ్య, కత్తి మహేష్,చోళం వెంకయ్య, తదితరులు పార్టీలో చేరడం, ఈ సభకు ఇంత పెద్దన జనం హాజరు కాదం చాలా ఆనందంగా ఉందని అన్నారు.తెలుగుదేశం పార్టీలో చేరావారికి తప్పకుండా గౌరవం ఉంటుందని అన్నారు. పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం మాజీ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి మాట్లాడుతు ప్రజలు రాక్షస పాలననుండి విముక్తి చెందాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలందరు రాక్షస పాలన నుండి రామ రాజ్యంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. బిజెపి,జనసేన,టిడిపి సమైక్యంగా పోటి చేయడం శుభపరిణామమని అన్నారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గెలుపు,ఓటములను ఒకటిగానే చూడాలని అన్నారు. రాజకీయాలకోసం ఇంట్లో వున్న మహిళలను రచ్చకి లాగకూడదని అన్నారు. సీనియర్ ఎమ్మెల్యే అయిన మీకు నేను చెప్పిది మంచి అని పిస్తే పాటించాలని హితవు పలికారు.అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు మాపైన కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని నాలుగు గేట్లు దాటి రావాలని అన్నడం సరికాదని చెప్పారు. మా ఇంటి వద్దకు ప్రజలు ఎల్లవేళలా రావచ్చునని ఆయన చెప్పారు.కోవూరు నియోజకవర్గంలో 5 మండలాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటు వుంటామని అన్నారు.అనంతరం కోవూరు నియోజవకర్గం అభ్యర్థి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతు పాత,కొత్త నాయకులు సమైక్యంగా పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. టిడిపి,బిజెపి,జనసేన సంయుక్తంగా పోటి చేయడం రానున్న రోజులలో విజయకేతనం ఎగురవేస్తాం అనేందుకు సంకేతమని అన్నారు.జాతీయ అధికారప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతు ప్రశాంతక్క గెలుపుకు నాయకులందరు సమైక్యంగా కృషి చేయాలని అన్నారు. నాయకుల మధ్య మనస్పర్థలు ఉండడం సహజం అందరు అవన్ని పక్కన బెట్టి పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం జనసేన నాయకులు హరిరెడ్డి మాట్లాడుతు ప్రశాంతిరెడ్డి విజయం తథ్యమని అన్నారు. బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు, గంజం పెంచలప్రసాద్ మాట్లాడుతు బిజెపి,టిడిపి,జనసేన ఉమ్మడి పోరుతో విజయం తథ్యమని, రానున్న రోజులలో కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధానిగా,రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో అనూహ్య అభివృద్ధి జరగబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. నాయకుల్ని గజమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు ఎం.వి శేషయ్య,నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి ,యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి , సూరా శ్రీనివాసులురెడ్డి, బిసి జిల్లా నాయకులు బత్తల హరికృష్ణా , జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ,తాళ్ల నరసింహస్వామి, దొడ్ల కొదండరామనాయుడు వింజం రామానాయుడు, వింజం మహేష్‌నాయుడు,మైనార్టీనాయకులు బచ్చాభాయి,ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ కళ్యాణ్,కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి,శంకర్, బండ్ల కొండయ్య ,కిషోర్,కోకిలా హరికిషోర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులరాలు సుమలత, బిసినాయకులు వల్లూరు శ్రీనివాసులు, ఇమ్మడిశెట్టి గోవిందయ్య మైనార్టీనాయకులు సర్దార్,అక్తర్,షబ్బీర్,ఎస్ పి .సాయి సంగం మండలం నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి,పగడాల రఘురామయ్య,బిజెపి నాయకులు రామిశెట్టి కళ్యాణ్ జనసేన మండలాధ్యక్షులు మాదవ్, టిడిపినాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య ప్రముఖుల ఇంట్లో** వేమిరెడ్డి దంపతులకు ఆతిధ్యం ఆర్యవైశ్య మండలాధ్యక్షులు మలాకొండయ్య (మాల్యాద్రి) ఇంట్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డికి ఆతిధ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతుల ఆశీస్సులు తీసుకున్నారు.

## పొదిలి తిరుపాల్ కుటుంబాన్ని పరామర్శించిన నల్లిపోగు ప్రసాద్



ఉదయగిరి,మార్చి27,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని అరుంధతివాడలో ఈ మధ్య కాలంలో అకాల మరణం చెందిన పొదిలి తిరుపాల్ కుటుంబాన్ని ఎమ్ ఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ప్రగాడ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి ఆర్ధిక సహాయం చేశారు. అందరితో కలిసి,మెలిసి ఉండే పొదిలి తిరుపాల్ ఆకస్మికంగా చనిపోవడం తీవ్ర వేదనకు గురిచేసిందని ఆయన కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం బాబు,యర్రగుడ్ల బాబు,నాగెళ్ల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## సియంతో సమావేశానికి వెళ్లిన విష్ణువర్దన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి



**అల్లూరు, మార్చి 27 ప్రభాతవార్త** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పొద్దుటూరులో కలిసేందుకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డిలు బుధవారం వారివారి అనుచరులతో బయలుదేరి వెళ్లారు. తొలుత కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి నివాసానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డి, నీలం సాయికుమార్, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డిలు వైసిపి అనుచరులతో కలిసి వెళ్లి విష్ణుతో అరగంట పాటు సమావేశమయ్యారు. అనంతరం ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విష్ణువర్దన్‌రెడ్డిని కలవడం జరిగిందన్నారు. సియం పిలుపు మేరకు ఇరువురం కలిసి పొద్దుటూరులో జగన్మోహన్‌రెడ్డిని కలిసేందుకు బయలుదేరి వెళ్తున్నామని తెలిపారు. పార్టీ అధిష్టానం మేరకు అందరం కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు.వైసిపినాయకులు,విష్ణువర్దన్‌రెడ్డి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కలుగోళమ్మ ఆశీస్సులతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన పసుపులేటి

**కావలి రూరల్, మార్చి 27 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయిచున్న పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్, ఆయన సతీమణి సుగుణ మ్మ లు కావలి గ్రామదేవత శ్రీ కలుగోళమ్మ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కలుగోళమ్మ ఆశీస్సులతో రానున్న ఎన్నికలలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నానని తెలిపారు. తనను గెలిపిస్తే కావలి నియోజకవర్గాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. 150 కోట్ల రూపాయల సొంత నిధులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. తన మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని తెలిపారు. ముఖ్యంగా విద్య,వైద్యం, ఉపాధి, వ్యవసాయంపై దృష్టి పెట్టి కావలి నియోజకవర్గాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. అనంతరం కావలి పట్టణంలోని బాష్యం పాఠశాల వద్ద నుండి ప్రతి షాపుకు వెళ్లి రాబోవు ఎన్నికలలో తనకు ఓటు వేసి కావలి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీం పసుపులేటి సభ్యులు,పసుపులేటి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సర్వమత ప్రార్దనలు నిర్వహించారు.



## సర్పంచ్ కుమార్తె వివాహ వేడుకల్లో కాకర్ల



**వింజమూరు, మార్చి27,ప్రభాతవార్త** :వింజమూరు మండలం ఎ.కిస్తీపురం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి - రాగలక్ష్మమ్మ కుమార్తె మౌనిక వివాహ వేడుకలకు తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ హాజరయ్యారు. బుధవారం సర్పంచ్ కుమార్తె గంథం నలుగు వేడుకకు టిడిపి నేతలతో కలసి కార్యక్రమానికి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు.వివాహ వేడుకకు హాజరైన దాట్ల బంధు వర్గాన్ని కాకర్ల సురేష్ పలుకరించారు. ఈకార్యక్రమంలో టిడిపి తాజా, మాజీ కన్వీనర్లు గొంగటి రఘునాధరెడ్డి, గూడా నరసారెడ్డి, దంతులూరి వెంకటేశ్వరరావ్, చల్లా శ్రీనివాసులు, కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు, పాములపాటి మాల్యాద్రి , గూడా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పరుశురాముడి విగ్రహావిష్కరణ

**వింజమూరు,మార్చి27,ప్రభాతవార్త :** మండలంలోని గుండెమడకలలో గాలి వంశస్థుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పరుశురామస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ బుధవారం పాల్గొన్నారు. గుండెమడకలలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోమవారం నుండి తిరుమల, తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రస్థానం గురించి కాకర్ల సురేష్ నిర్వా హకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండి తులు కాకర్ల సురేష్‌కు స్వాగతం పలికారు. ఈకా ర్యక్రమంలో కాకర్ల వెంకటసుబ్బారెడ్డి, టిడిపి నాయకుడు గొంగటి రఘునాధరెడ్డి, గాలి రామ్మోహన్‌నా యు డు, గాలి నరసపనాయుడు, అంకినపల్లి ఓబులురెడ్డి, శ్రీకుర్తి రవీంద్రబాబు, కర్నం శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, కొండపనాయుడు, గాలి సుందరరామయ్య, గాలి రఘునాయుడు, గూడా నర సారెడ్డి, గాలి జయరాం, గంగవరపు ఓబులునాయుడు, బొల్లినేని రామారావ్, చల్లా వెంకటేశ్వర్లు, పాములపాటి మాల్యాద్రి, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## మాజీఎంపి మేకపాటి పరామర్శ

**మర్రిపాడు, మార్చి27,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి వైసిపి నాయకులు పోలంరెడ్డి చిన్నారెడ్డి సోదరుడు వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం మృతిచెందాడు. బుధవారం నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికిగల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని ఆదరించండి -వైసిపిని దీవించండి

**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త** ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమ,అభివృద్ధి పదకాలను చూసి ప్రజలు మరోసారి అభివృద్ధిని ఆదరించాలని-వైసిపిని దీవించాలని కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తనయుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి ప్రజలనుకోరారు. 14 వవార్డులో కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎంపిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని,ఎమ్మెల్యేగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని తద్వారా జిల్లాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ప్యాను గాలికి డబ్బుమూటలతో సైకిల్‌పై వచ్చే వారు కొట్టుకొని పోతారని అన్నారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మోర్ల మురళీ, ఏడవవార్డు కౌన్సిలర్ షకిలాబేగం, వైసిపి మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక,బట్టావిల్సన్, గుంటూరు వెంకటేశ్వర్లు పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోవూరు నియోజకవర్గం తొలి మహిళా అభ్యర్ధిని ఆదరించండి



**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త** అభివృద్ధిని చూసి ప్రతిఒక్కరు ఆలోచించాలని కోవూరు నియోజవకర్గం టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమార్తె వేమిరెడ్డి నీలిమారెడ్డి, కోడలు అయిషారెడ్డి బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 2 వ వార్డులో పర్యటించారు. ఎంపి అభ్యర్ధిగా వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్ధిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని గెలిపించాలని తద్వారా అటు జిల్లాని,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని వారు కోరారు. అనంతరం కోవూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు జూగుంట స్నేహలత మాట్లాడుతురాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని,జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా విజయం సాధించాలని అన్నారు.కోవూరు నియోజకరవర్గంలో తొలి ఆడపడుచుగా పోటిచేస్తున్న వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో టిడిపినా యకులు బత్తల హరికృష్ణా ,జూగుంట పురుషోత్తమ్,కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,మైనార్టీ నాయకులు బచ్చాభాయి, తదితరులు పాల్గొన్నారు.17 వవార్డులో టిడిపినాయకులు 17 వవార్డులో కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి ,తాళ్ల నరసింహస్వామి ఆధ్వర్యంలో వార్డులో ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని వివరించారు. చాముండేశ్వరీ అమ్మవారి సన్నిధిలో వేమిరెడ్డి దంపతులు విజయం సాధించాలని వారు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా తాళ్ళ నరసింహస్వామి మాట్లాడుతు వేమిరెడ్డి దంపతులు తప్పకుండా విజయం సాధిస్తారని,చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తద్యమని అన్నారు.ఈకార్యక్రమంలో దోనిపర్తి వెంకటరమణయ్య, నాగసాయి, గుంటూరు ప్రసాద్ ,హరికృష్ణా,శైలజా,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుండి మెమో రైళ్ళు పునరుద్ధరణ

**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో చెన్నై-బిట్రగుంట, బిట్రగుంట-చెన్నై, బిట్రగుంట-విజయవాడ, విజయవాడ-బిట్రగుంట మెమో రైళ్లను ఏప్రిల్ 1 నుండి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే శాఖ నుండి తమకు ఉత్తర్వులు అందాయని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్.కె .నూరుద్దీన్ తెలిపారు. బిట్రగుంటలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దాదాపు కొన్ని నెలల నుండి మూడవ రైల్వే లైన్ ఏర్పాటులో భాగంగా మెమో రైళ్ళను తాత్కాలికంగా రద్దు చేయడం తెలిసిందేనన్నారు. అయితే ఈ విషయమై ఈ నెల 23వ తేదిన బిట్రగుంట రైల్వే స్టేషన్ మేనేజర్ మురళీధర్‌రెడ్డి ద్వారా ఎడిఆర్‌యంకు, రైల్వే బోర్డుకు వినతి పత్రాలు అందిస్తూ రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మెమో రైళ్ల రద్దు వల్ల మధ్యతరగతి, సామాన్య ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్ట్యా వాటిని పునరుద్దరించాలని కోరిన పిమ్మట ఏప్రిల్ 1 నుండి ఎలాంటి అంతరాయం లేకుండా వీటిని నడుపుతామని తనకు మెయిల్ ద్వారా రైల్వే శాఖ సమాచారం అందించిందన్నారు. సమస్యను పరిష్కరించిన రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు సహకరించిన ప్రజాసంఘాలకు కూడా ధన్యవాదాలు తెలిపారు. .

## కలిగిరిలో వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభం



**కలిగిరి, మార్చి27, ప్రభాతవార్త:**మండల కేంద్రమైన కలిగిరి నడిబొడ్డులో వైసిపి పార్టీకార్యాలయాన్ని ప్రారంబించారు.బుదవారం మండల కేంద్రమైన కలిగిరిలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాలరెడ్డి వైసిపి నూతన కార్యాలయాన్ని ప్రారంబించారు.ఈసందర్బంగా రాజగోపాలరెడ్డి మాట్లాడుతూపేద,బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అలాంటి నాయకునికి మనమందరం తోడుగా నిలబడి రాబోయే ఎన్నికల్లో ప్యాన్‌గుర్తుకు ఓటువేసి వైసిపిని అఖండ విజయంతో గెలిపించేందుకు మీరందరూ కృషి చేయాలన్నారు.రాబోయేరోజులు పరీక్షాసమయమని ఇది తట్టుకొని వైసిపిని గెలిపిస్తే మరో 5సంవత్స రాలు పేదల ఇంటి ముంగిటకు అభివృద్ధి ఫలాలు చేరుతాయని ప్రతిఇంటికీ వెల్లి చెప్పాలన్నారు. ఇది మీ, మా, మనందరి భాద్యతగా పనిచేయాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల సమయంలో కష్టపడి సనిచేసి ఫలాతాలు సాదించిన వారికి పార్టీ సముచితస్తానం కల్పిస్తుందన్నారు.అనంతరం కలిగిరి మండలం నర్సారెడ్డిపాళెంకు చెందిన వింతా వెంకటేశ్వర్లురెడ్డి కుమార్తె వివాహకార్యక్రమానికి హాజరై నవ వదువును ఆశీర్వ దించారు.ఈకార్యక్రమంలో కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, సానాశ్రీనివాసులరెడ్డి ,వెంకటసు బ్బానాయుడు,మూలి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కావలి 'ప్రజాగళం'ను జయప్రదం చేయాలి

**కావలి, మార్చి 27 ప్రభాతవార్త** టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కావలి పట్టణ ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ నెల 29వ తేది నిర్వహించనున్న ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. బుధవారం కావలి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ప్రాంతం, హెలికాప్టర్ ల్యాండింగ్‌కు సంబంధించి జెడ్పీ హైస్కూలు క్రీడా మైదానాన్ని ఆయన టిడిపి నేతలతో పరిశీలించారు. ఈ బహిరంగ సభలో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారన్నారు. వేలాది మంది ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్థానిక నాయకులతో సభ విజయవంతంపై చేపట్టాల్సిన సలహాలు, సూచనలు బీద అందజేశారు. ఆయన వెంట కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, టిడిపి నేతలు మాలేపాటి సుబ్బానాయుడు, పమిడి రవికుమార్‌చౌదరి, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.



## వైసీపీ నుండి టిడిపిలోకి భారీ వలసలు



**ముత్తుకూరు,మార్చి27,ప్రభాతవార్త** వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా వలస వస్తున్నారని టిడిపి మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.బుధవారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలోని వైసీపీ ఎంపీటీసీ సభ్యులు,ఆయుర్వేద నిపుణులు బొనిగి ఆనందయ్య వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమానికి సోమిరెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గుర్తింపు పొంది కరోనాని జయించి ఎన్నో ప్రాణాలను కాపాడిన బొనిగి ఆనందయ్య తెలుగుదేశంసొంతగూటికే రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.వైసీపీ పాలనలో అక్రమాలు,అవినీతి ఎక్కువైందన్నారు.కృష్ణపట్నం పంచాయతీలో జరిగిన పనులపైన,అక్రమాలపైన అధికారంలోకి ప్రత్యేక ఇన్వేష్టిగేట్ చేసి అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలేదిలేదని మీడియా పూర్వకంగా హెచ్చరించారు.కృష్ణపట్నం అంటే నాకు ప్రతిసారి మెజారిటీ తీసుకుని వస్తున్నారని,ఈ సారి కూడా మెజారిటీ తీసుకుని వస్తారని నమ్మకం ఉందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి చెప్పే కల్లిబొల్లి మాటలు వినే ప్రజలు ఇక్కడ లేరన్నారు.వైసీపీ నాయకులు తమ పరిధిని దాటి మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.టిడిపి మంచిరోజులు వస్తున్నాయని,ఎవ్వరూ అధ్యైపడవద్దని,బాబుసీఎం అవుతారని,ఈ ఒక్కసారి నన్ను ఓటు వేసి గెలింపాచాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు బొమ్మిరెడ్డి సురేంద్రబాబు,మండలపార్టీ నాయకులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,స్థానిక నాయకులు వేకుల కోదండరామయ్య,రాగాల శివకృష్ణ,వావిళ్ల వెంకటరమణయ్య,ఆదిశేషయ్య,పి.మహేష్,దొడ్ల సురేష్,రాగాల జనార్ధన్,మల్లి, మస్తానయ్య,కొండయ్య,అక్కయ్యగారి ఏడుకొండలు,దండు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.